**పత్రికాప్రకటన** **కాకినాడ, జూలై 23, 2018.**

స్మార్ట్ సిటీ నగరపాలక సంస్థలలో డిజిటల్ లావాదేవీలు నూరు శాతం అమలు పర్చడానికి చర్యలు తీసుకోవాలని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి కునాల్ కుమార్ నగరపాలక సంస్థ కమీషనర్, స్మార్ట్ సిటీ సిఇఓలకు సూచించారు. సోమవారంనాడు ఢిల్లీ నేషనల్ ఇన్ఫర్మాటిక్ సెంటర్ నుండి భారతదేశంలోని స్మార్ట్‌సిటీ సిఇఓలు, కమీషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి మాట్లాడుతూ భారత దేశంలో 100 నగరాలను స్మార్ట్ సిటీలుగా రూపొందిస్తున్నారని, ఈ స్మార్ట్‌సిటి నగరపాలక సంస్థల్లో డిజిటల్ లావాదేవీలు చేపడుతున్న విధానాన్ని సమీక్ష చేశారు. స్మార్ట్‌సిటీ నగరపాలక సంస్థల్లో వసూలు చేస్తున్న ఇంటిపన్నులు, నీటిపన్నులు, విద్యుత్ చెల్లింపులు, ఇతర ఆస్తులకు సంబంధించిన లావాదేవీలు డిజిటల్ విధానం ద్వారా చేపట్టాలని సూచించారు. దేశంలోని మంజూరైన స్మార్ట్‌సిటీలలో నూరు శాతం డిజిటల్ లావాదేవీలు చేపడుతున్న స్మార్ట్‌సిటీలకు ఉత్తమ అవార్డులు కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. అక్టోబర్ 30 నాటికి స్మార్ట్ సిటీ డిజిటల్ పేమెంట్ అవార్డులకు నిర్దేశించిన అంశాలకు సంబంధించి చేపట్టిన డిజిటల్ లావాదేవీల విధానం పరిశీలించడం ద్వారా స్మార్ట్‌సిటీ అవార్డుకు ఉత్తమ స్మార్ట్‌సిటీలను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. డిజిటల్ లావాదేవీలు నిర్వహించడానికి సంబంధించిన స్మార్ట్‌సిటీల నగరపాలక సంస్థల కమీషనర్లకు లాగిన్, పాస్వార్డ్‌లు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జాయింట్ కలక్టర్ మల్లిఖార్జున మాట్లాడుతూ కాకినాడ స్మార్ట్‌సిటీ నగరపాలక సంస్థలో డిజిటల్ లావాదేవీలు నిర్వహించి, స్మార్ట్‌సిటీ అవార్డు సాధించడానికి డిజిటల్ లావాదేవీలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని స్మార్ట్ సిటి సిఇఓ, నగరపాలక సంస్థ కమీషనర్, సిఇఓను ఆదేశించారు.

ఈ సమావేశంలో కాకినాడ స్మార్ట్‌సిటీ సిఇఓ సుజయ్ అరుణ్, ఓఎస్‌డి నాగేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )